ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది. 19.03.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్పేస్‌ఎక్స్ క్రూ-9 క్యాప్సూల్‌లో ఫ్లోరిడా తీరంలో సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. వారి ఆగమనం పట్ల రాష్ట్రపతి, రక్షణ శాఖ మంత్రి అభినందనలు తెలిపారు.
2. బలమైన సమాన భాగస్వామ్యాలను ఏర్పాటు చేయ డానికి ప్రపంచ సహకారాలలో గ్లోబల్ సౌత్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని విదేశాంగ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా స్పష్టం చేశారు.
3. ఈరోజు CRPF దినోత్సవం సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ CRPF సిబ్బందికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు.
4. తెలంగాణ రాష్ట్ర 2025-26 వార్షిక బడ్జెట్ ను ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇప్పుడు సభకు సమర్పిస్తున్నారు.

----------------------------

## ASTRONAUTS - REHABILITAION

నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ , బుచ్ విల్మోర్ ఈ ఉదయం స్పేస్‌ఎక్స్ క్రూ-9 క్యాప్సూల్‌లో ఫ్లోరిడా తీరంలో సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. ISS నుండి బయలుదేరిన పదిహేడు గంటల తర్వాత, వారిని తీసుకొచ్చిన SpaceX డ్రాగన్ క్యాప్సూల్ భారత కాలమానం ప్రకారం ఈ తెల్లవారుజామున 3 గంటల 27 నిమిషాలకు సురక్షితంగా సముద్ర జలాల్లో దిగింది. 9 నెలలు అంతరిక్షంలో గడిపిన వారు భూమి గురుత్వాకర్షణకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవడానికి వారి 45 రోజుల పునరావాసం లోకి తరలించారు.

ఇరువురు సుదీర్ఘ కాలం పాటు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ ( ISS)లో దిగబడిపోయిన సంగతి తెలిసిందే.

**NSD**

## PREZ - NASA

క్రూ 9 మిషన్ భూమి కి సురక్షితంగా తిరిగి రావడం వెనుక నాసా బృందం చేసిన కృషిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. అంతరిక్షంలో చిక్కుబడిన భారత సంతతి సునీతా విలియమ్స్ ఆమె తోటి వ్యోమగామి సురక్షింతంగా భూమికి చేరుకోవడం సంతోషకరమని రాష్ట్రపతి ముర్ము సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

## RAJNATH CREW-9

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ తో సహా నాసా క్రూ-9 సిబ్బంది సురక్షితంగా భూమికి తిరిగి వచ్చినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. భారత సంతతి సునీతా విలియమ్స్ ఇతర వ్యోమగాములతో కూడిన సిబ్బంది అంతరిక్షంలో మానవుడి ఓర్పు , పట్టుదల చరిత్రను మరోసారి లిఖించారని రక్షణ శాఖ మంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. వారి అంకితభా వాన్ని ప్రశంసించారు. అంతరిక్ష పరిశోధనకు ఇది గర్వకారణమైన క్షణం అని రక్షణ శాఖ మంత్రి అన్నారు.

**NSD**

## RAISINA-MARGHERITA

బలమైన సమాన భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడానికి ప్రపంచ సహకారాలలో గ్లోబల్ సౌత్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్‌లో మాట్లాడుతూ , లాటిన్ అమెరికా , కరేబియన్‌తో సహా సారూప్య దృక్పథం కలిగిన భాగస్వాములతో , ముఖ్యంగా వాణిజ్యం , పెట్టుబడిలో ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి గణనీయమైన సామర్థ్య ముందని ఆయన

వివరించారు. విద్య, సమాచార సాంకేతికత, వైద్యం, ఇంజనీరింగ్‌లో అర్థవంతమైన సహకారాన్ని పెంపొందించడం ద్వారా సంబంధాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని , ఇది ప్రపంచ దక్షిణ దేశాల మధ్య సంఘీభావాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. లాటిన్ అమెరికాతో భారత్ సంబంధాలు చురుకుగా విస్తరిస్తున్నాయని, గత సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండవ ఇండియా-కారికామ్ స దస్సు కోసం గయానా లో జరిపిన పర్యటన ఇందుకు మరింత ఊపును బలాన్ని ఇచ్చిందని మంత్రి తెలియజేశారు.

**NSD**

## HEALTH DISCUSSION

రాజ్యసభలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పనితీరుపై చర్చ ఈరోజు కొనసాగుతోంది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జెపి నడ్డా సమాధానంతో ఇది ముగుస్తుంది. నిన్న డిఎంకెకు చెందిన తిరుచ్చి శివ చర్చను ముందుగా ప్రారంభించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజారోగ్యంలో దృష్టి , నిబద్ధత రెండింటిలోనూ పెట్టుబడి పెట్టాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మో దీ నాయకత్వంలో దేశంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి అద్భుతమైన కృషి జరుగుతోందని బిజెపికి చెందిన డాక్టర్ భగవత్ కరాడ్ అన్నారు. 1951లో 37.2 సంవత్సరాలుగా ఉన్న భారతీయుల సగటు వయస్సు 2014లో 67 సంవత్సరాలకు పెరిగిందని , 2014 నుండి 2024 వరకు అది 70.7 సంవత్సరాలకు పెరిగిందని ఆయన తెలియజేశారు. గత పదేళ్లలో శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని , 2014లో వెయ్యి జననాలకు 28 మరణాలు సంభవించగా అవి 2022లో 27.5కు, 2024లో 25కి తగ్గాయని కూడా ఆయన తెలియజేశారు.

**NSD**

## ASHWINI VAISHNAW

భారతీయ రైల్వేలను సమర్థవంతమైన పర్యావరణపరంగా స్థిరమైన ఆధునిక రవాణా వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పునరుద్ఘాటించారు. భారత రైల్వేలు మంచి ఆర్థిక స్థితిలో ఉన్నాయని , దీనిని మరింత మెరుగుపరచడానికి

ప్రభుత్వం కృషి చేస్తోందని నిన్న లోక్ సభలో తెలిపా రు. రైల్వే మంత్రిత్వ శాఖ పనితీరుపై జరిగిన చర్చకు సమాధానంగా అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని తెలిపారు. గత పదేళ్లలో భారత రైల్వేలు ఐదు లక్షల ఉద్యోగాలను కల్పించాయని, లక్షకు పైగా ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరుగుతోందని మంత్రి తెలిపారు.

**----------- బైట్ అశ్విని వైష్ణవ్ -------------**

**NSD**

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## SHAH-CRPF DAY

ఈరోజు CRPF దినోత్సవం సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ( CRPF) సిబ్బందికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు. 1950లో ఈ దళానికి రాష్ట్రపతి నుంచి గౌరవం లభించిన సందర్భాన్ని ఈ రోజు గుర్తుకు తెస్తుందని మంత్రి ఒక సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ దళం ధైర్య సాహసాలు, త్యాగం తరతరాలుగా దేశభక్తులకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన CRPF యోధులకు అమిత్ షా ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.

**NSD**

**Early-Telangana Budget**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 3 లక్షల 4 వేల 965 కోట్ల రూపాయల రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను ఇప్పుడు సభకు సమర్పిస్తున్నారు . ఈ మేరకు శాసనసభలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ను ప్రవేశ

పెడుతున్నారు. ఇందులో 2 లక్షల 26 వేల 982 కోట్ల రూపాయిలు రివెన్యూ వ్యయంగా ప్రతిపాదించగా, 36 వేల 504 కోట్ల రూపాయిలు మూల ధన వ్యయంగా పేర్కొన్నారు. స్థూల రాష్ట్ర ఉత్పత్తి జీఎస్డీపీ 16 లక్షల 12 వేల 579 కోట్ల రూపాయలుగా ఉందని , ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 10.1 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం 9.6 శాతం వృద్ధి రేటుతో 3 లక్షల 79 వేల 751 రూపాయలుగా ఉందని, జాతీయ తలసరి ఆదాయం 8.8 శాతం వృద్ధి రేటును చూపుతోందని విక్రమార్క పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో రాష్ట్ర స్థూల ఆర్థిక విలువలో సేవా రంగం వాటా 66.3 శాతంగా, పారిశ్రామిక రంగం వాటా16.4 శాతంగా, వ్యవసాయం అనుబంధ రంగాల వాటా 17.3 శాతంగా ఉందని వివరించారు. అభయ హస్తం కార్యక్రమం కింద , మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి , ఇందిరమ్మ ఇండ్లు , చేయూత పింఛన్ల పథకాలను తమ ప్రభుత్వం సమర్థవంతంగా అమలుచేస్తోందన్న ఆర్థిక మంత్రి .... రైతు భరోసా పథకానికి వచ్చే ఏడాది 18 వేల కోట్ల రూపాయిలు సహా , వ్యవసాయరంగానికి 24 వేల 439 కోట్ల రూపాయిలను బడ్జెట్ లో కేటాయిస్తున్నట్లు చెప్పారు. సభలో బడ్జెట్ ప్రసంగం కొనసాగుతోంది.

MSL

**EAM-MEETINGS**

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రిటన్ జాతీయ భద్రతా సలహాదారు జోనాథన్ పావెల్‌తో నిన్న కొత్తఢిల్లీలో సమావేశమై ద్వైపాక్షిక , ప్రాంతీయ, ప్రపంచ భద్రతా అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. డాక్టర్ జైశంకర్ నేపాల్ , థాయిలాండ్, లక్సెంబర్గ్, లాట్వియా, మాల్దీవులు వంటి వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులతో ద్వైపాక్షిక సమావేశం కూడా నిర్వహించారు. ఈ మేరకు జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. నేపాల్ విదేశాంగ మంత్రి అర్జు రాణా ద్యూబాను కూడా డాక్టర్ జైశంకర్ కలుసుకుని, రెండు దేశాల మధ్య వివిధ కోణాల్లోని ద్వైపాక్షిక సహకారం పై చర్చించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ( IAEA) డైరెక్టర్ జనరల్ రాఫెల్ మారియానో గ్రాస్సీని కూడా కలిశారు.

**NSD**

**VLADIMIR PUTIN**

నిన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సుదీర్ఘంగా ఫోన్‌లో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌లోని ఇంధన , మౌలిక సదుపాయాల లక్ష్యాలపై దాడులను తాత్కాలికంగా నిలిపివేయడానికి అంగీకరించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడి భవనం వైట్ హౌస్, రష్యా అధ్యక్షుడి కార్యాలయం క్రెమ్లిన్ రెండూ ధృవీకరించాయి. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ముగించడానికి సాధ్యమైన దగ్గర మార్గంగా ఉక్రెయిన్‌తో 30 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనపై సంతకం చేయ వలసిందిగా రష్యా నాయకుడిని ఒప్పించడానికి ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఇందు కోసం ఇద్దరు అధ్యక్షుల మధ్య ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫోన్ కాల్ సంభాషణలు ప్రారంభం అయ్యాయని వైట్ హౌస్ తెలిపింది.

**NSD**

వాతావరణం

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈనెల 21 నుంచి 3 రోజుల పాటు ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. 22వ తేదీన జగిత్యాల , రాజన్న సిరిసిల్ల , భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ, సిద్ధిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. ఇలా ఉండగా, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

డెస్క్

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**VISHNU DP-II 19.03.2025**

**ASTRONAUTS - REHABILITAION**

NASA astronauts Sunita Williams and Butch Wilmore have embarked on a 45-day rehabilitation program to help them adapt to Earth's gravity after spending nine months in space. The duo returned safely to Earth

early this morning, splashing down off the coast of Florida aboard SpaceX's Crew-9 capsule.

Following their extended stay aboard the International Space Station (ISS), the astronauts will now undergo physical reconditioning to counteract the effects of prolonged weightlessness. Prolonged exposure to microgravity presents unique challenges to the human body, including reduced aerobic capacity, muscle strength, endurance, balance, coordination, bone density, and neuro-vestibular function. To counteract these effects, the Astronaut Strength, Conditioning, and Rehabilitation (ASCR) specialists have developed a structured reconditioning program aimed at restoring the astronauts' physical health. The rehabilitation is divided into three phases. The first phase starts on landing day and focuses on mobility, flexibility, and muscle strengthening. The second phase incorporates proprioceptive exercises and cardiovascular training, while the third and longest phase prioritises functional development.

Seventeen hours after departing the ISS, their SpaceX Dragon capsule safely splashed down at 3:27 a.m. IST. Following their retrieval from the capsule, they were immediately sent for medical evaluations before starting their rehabilitation.

**<><><> MANAL/IANS/1031 HRS**

**VISHNU DP-I 19.03.2025**

**PREZ - NASA**

President Droupadi Murmu has congratulated the entire team of NASA behind the safe return of the Crew 9 mission on Earth. In a social media post, President Murmu said that India's daughter Sunita Williams and her fellow astronauts have inspired everyone with their perseverance, dedication, and never-say-die spirit. She added that the historic journey of the astronauts’ is a tale of determination, teamwork, and extraordinary courage. The president praised the astronauts’ unwavering resolve and wished them excellent health.

**<><><>PRIYA/1111 HRS**

**VISHNU DP-I 19.03.2025**

**SHAH-CRPF DAY**

Union Home Minister Amit Shah today extended his greetings to Central Reserve Police Force (CRPF) personnel on CRPF Day 2025. In a social media post, the Minister said that this day marks the occasion when

the force was honored with the President's Colour in 1950. He said that its valor and sacrifice have continued to inspire generations of patriots. Mr. Shah also extended salutations to the warriors who laid down their lives for the nation.

**<><><> SAKLEN/1040 HRS**

**TRIPTI MP-I 19-03-2025**

**HEALTH DISCUSSION**

The discussion on the working of the Ministry of Health and Family Welfare in Rajya Sabha will continue today and will conclude with the reply of the Union Minister for Health and Family Welfare, JP Nadda. Earlier, yesterday Tiruchi Siva of DMK initiated the discussion and said that the government should invest in public health in both vision and commitment. Dr Bhagwat Karad of BJP said, tremendous work has been done to strengthen the health infrastructure in the country under the leadership of Prime Minister Narendra Modi. He informed that the average age of Indians which was 37.2 years in 1951 increased to 67 years in 2014 and from 2014 to 2024 it increased to 70.7 years. He also informed that in the last ten years, the Infant Mortality Rate has declined significantly and it has come down from 28 per one thousand live births in 2014 to 27.5 live births in 2022 and further declined to 25 in 2024.

**<><><> AKSHIT/0759**

**VISHNU DP-I 19.03.2025**

**RAISINA-MARGHERITA**

Minister of State for External Affairs, Pabitra Margherita, emphasized the need for the Global South to play a central role in global collaborations to establish strong and equitable partnerships. Speaking at the Raisina Dialogue in New Delhi, he highlighted the significant potential for enhancing economic growth, particularly in trade and investment, with like-minded partners, including Latin America and the Caribbean. He noted that relations have progressed considerably, fostering meaningful cooperation in education, Information Technology, medicine, and engineering, which will further strengthen solidarity among Global South countries. The Minister said that India's engagement with Latin America has been actively expanding, a momentum further reinforced last year with Prime Minister Narendra Modi's visit to Guyana for the second India-CARICOM Summit.

**<><><> SAKLEN/1037 HRS**

**TRIPTI MP-I 19-03-2025**

**EAM-MEETINGS**

External Affairs Minister S Jaishankar held a meeting with Britain's National Security Advisor Jonathan Powell and exchanged views on bilateral, regional and global security issues. Dr Jaishankar also held a bilateral meeting with a host of his counterparts from various countries, including Nepal, Thailand, Luxembourg, Latvia and the Maldives, among others. The Minister shared the updates of his meetings in a series of posts on social media. Dr Jaishankar informed that he met his Nepalese counterpart Arzu Rana Deuba and discussed various facets of bilateral cooperation between the two countries. Among his other engagements, he also met Rafael Mariano Grossi, Director General of International Atomic Energy Agency (IAEA).

**AKSHIT/0801**

**TRIPTI MP-I 19.03.2025**

**RAJNATH CREW-9**

Defence Minister Rajnath Singh congratulated NASA's Crew-9, including India's Sunita Williams, on their safe return to Earth. In a social media post, the Defence Minister said, the crew comprising of India's daughter Sunita Williams and other astronauts have rewritten the history of human endurance and perseverance in Space. He praised their dedication and called it a proud moment for space exploration.

**NEELAM/NET/0802**

**Ashwini Vaishnaw**

Minister of Railways Ashwini Vaishnaw has reaffirmed the government's commitment to making Indian Railways a modern, efficient, and environmentally sustainable transport system. He said, Indian Railways is in good financial condition and the government is working to further improve it. Mr. Vaishnaw stated this while replying to the discussion in the Lok Sabha on the working of the Ministry of Railways yesterday. He said, Indian Railways has provided five lakh jobs in the last ten years and the recruitment process is underway for over one lakh jobs.

**[S/B-ASHWINI ON JOBS -24 SECS]**

**Vladimir Putin**

Russian President Vladimir Putin has agreed to temporarily halt attacks on energy and infrastructure targets in Ukraine after a lengthy telephone call with US President Donald Trump yesterday. The White House and Kremlin both have confirmed this. The White House said, the highly anticipated phone call between the two Presidents began as the Trump administration looks to persuade the Russian leader to sign-off on a 30-day ceasefire proposal with Ukraine as a possible pathway to end the war.